# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



చింతకుంట మండలంలోని తండాల్లో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 31 : కారు గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డితో కలిసి చిన్న చింతకుంట మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. మండలంలోని గోప్యానాయక్‌తండా, పర్ణకుంటతండాలో అలాగే నల్లగుట్టతండా, పీతారాంపేటలో మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వరీ, సర్పంచులు హరిత, సుప్రియ ఉన్నారు.

**భూత్పూర్‌లో..**

భూత్పూర్, అక్టోబర్ 31 : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలిస్తేనే గ్రామాలు మరింత అభివృద్ధిని సాధిస్తాయని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెల్కిచర్లలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఆయన మాట్లాడారు. గ్రామాలు ఇంతలా అభివృద్ధి చెందాయంటే ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషితోనే అని ఆయన పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ఎమ్మెల్యే నిరంతరం పోరాటం ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ 55ఏండ్ల కాలంలో చేయని అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 9ఏండ్లల్లో సాధ్యమైందని తెలిపారు. ముఖ్యంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని 6, 7, 10, 3వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహాగౌడ్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, ముడా డైరెక్టర్ సాయిలు పాల్గొన్నారు.

**దేవరకద్రలో..**

దేవరకద్ర, అక్టోబర్ 31 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంతోపాటు మండలంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు వెళ్లి ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు బాలరాజు పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.



కొత్తకోట : నాటవెల్లిలో ప్రచారం చేస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్, ఎంపీపీ

**మదనాపురంలో..**

మదనాపురం, అక్టోబర్ 31 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో దూకుడు పెంచారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు రాములు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, రైతుబంధు జిల్లా సభ్యుడు రవీందర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు కురుమూర్తి, మార్కెట్ డైరెక్టర్ నాగరాజు, మాజీ డైరెక్టర్ వెంకటేశ్‌యాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**కొత్తకోటలో..**

కొత్తకోట, అక్టోబర్ 31 : మండలంలోని నాటవెల్లిలో మంగళవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక గడపగడపకు వెళ్లి ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలపై, ప్రస్తుతం అమలు అవుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే పట్టణంలోని వివిధ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్‌చైర్‌పర్సన్ జయమ్మ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి ప్రశాంత్, బాలకృష్ణ, బాబురెడ్డి, ప్రసన్నలక్ష్మి, లావణ్య, కౌన్సిలర్లు సంధ్య, పద్మ, రామ్మోహన్‌రెడ్డి, ఖాజమైనొద్దీన్, కొండారెడ్డి, రాములుయాదవ్, నాగన్నసాగర్, కోఆప్షన్ సభ్యులు వహీద్, వసీం, నగేశ్, నెహ్రూ పాల్గొన్నారు.



దేవరకద్రలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు



మదనాపురం : రామన్‌పాడులో ప్రచారం చేస్తున్న నాయకులు



భూత్పూర్ : వెల్కిచర్లలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

## నామినేషన్ ప్రక్రియకు ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

దేవరకద్ర, అక్టోబర్ 31 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్న సందర్భంగా మంగళవారం మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ నామినేషన్ స్వీకరించే రోజు నుంచి ప్రక్రియ ముగిసే వరకు ప్రతి రోజూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కార్యాలయానికి వంద మీటర్ల వరకు కార్యాలయానికి వచ్చే దారిలో ఉన్న దుకాణాలు మూసివేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ వేసే వారితోపాటు మరో నలుగురిని మాత్రమే కార్యాలయం లోపలికి అనుమతి ఉన్నట్లు తెలిపారు. కార్యాలయంలో నామినేషన్ వేసే సమయంలో వీడియో తీయించాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ బ్రహ్మంగౌడ్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, ఎస్సై వెంకటేశ్, డీటీలు శివరాజ్, అబ్దుల్ రహమాన్, ఆర్ఐ సురేశ్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

భూత్పూర్, అక్టోబర్ 31 : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. మంగళవారం మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను సెక్టోరియల్ అధికారి విజయకుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 46 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల నిర్వహణాధికారులకు అవసరమైన ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ కేంద్రానికి సంబంధించిన పూర్తి వివరాలను గోడపై రాస్తున్నట్లు సెక్టోరియల్ అధికారులు తెలిపారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేద్దాం

- **మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న శ్రావణ్ కుమార్‌రెడ్డి

మదనాపురం, అక్టోబర్ 31 : సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేద్దామని మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో తెలంగాణలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని నవంబర్ 6న దేవరకద్రలో జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, జెడ్పీటీసీ కృష్ణయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి మాసన్న, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ వెంకట్రాములు, కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమ పథకాలు

మూసాపేట, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ పార్టీ తరపున దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం జోరందుకున్నది. మంగళవారం మూసాపేట మండలంలోని చాక్రాపూర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అదేవిధంగా పోల్కంపల్లిలో ప్రచారం రథంలో కళాకారులు తమ ఆట పాటలతో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహయాదవ్, సర్పంచులు శైలజ, చంద్రశేఖర్, శ్రీనివాసులు, ఎంపీటీసీ పల్లవి, మండల కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ జమీర్, నాయకుడు శివరాములు, రఘురాములు, బాలన్న, ప్రకాశ్‌రెడ్డి, యాదయ్యగౌడ్, నాగన్న, హన్మంతునాయక్, నాయకులు పాల్గొన్నారు.

## నరేశ్‌కుమార్‌కు డాక్టరేట్ పట్టా

కొత్తకోట, అక్టోబర్ 31 : మహబూబ్‌నగర్ జిల్లా సాహితి సాంస్కృతి అంశాల పరిశీలన అనే అంశంపై ఉస్మానియా ప్రొఫెసర్ బూర్గుల కేశవులు పర్యవేక్షణలో కొత్తకోట మండలంలోని మోడల్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నరేశ్‌కుమార్ పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈనెల సాహిత్యం 31న హైదరాబాద్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 83వ స్నాతకోత్సవంలో అడోబ్ సీఈవో శంతన్ నారాయణన్ ఉస్మానియా వైస్ ఛాన్సలర్ రవీందర్‌యాదవ్ చే డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.

## ప్రతి ఒక్కరూ సహకరించాలి

కొత్తకోట, అక్టోబర్ 31 : ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై మంజునాథ్‌రెడ్డి ప్రజలను కోరారు. పట్టణ కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కొత్తకోట చౌరస్తా నుంచి హనుమాన్ టెంపుల్, చర్చి ఏరియా, మజీద్, దండుగడ్డ కాలనీలో కవాతు చేశారు. పట్టణ కేంద్రంతోపాటు గ్రామాల్లో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిత్యం పోలీస్ నీఘా ఉంటుందని ఎస్సై అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద ప్రతి రోజు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నామని ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

దేవరకద్రరూరల్(చిన్న చింతకుంట), అక్టోబర్ 31 : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా అధికారులు, పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ చేస్తున్నారు. అందులో భాగంగా చింతకుంట మండలం లాల్‌కోట చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన లాల్‌బహద్దూర్ శాస్త్రి నుంచి రూ.1.17లక్షలు స్వాధీ నం చేసుకున్నారు. ఈ డబ్బులకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఆ నగదను సీజ్ చేసినట్లు చింతకుంట ఎస్సై శేఖర్ తెలిపారు.